15-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

# " మధురమైన పిల్లలారా - మీకు జ్ఞాన మూడవ నేత్రమునిచ్చేందుకు తండ్రి వచ్చారు. దీని ద్వారా మీరు సృష్టి ఆదిమధ్యాంతాలు తెలుసుకుంటారు "

ప్రశ్న:- సింహిణి (ఆడ సింహము, షేర్నీ) శక్తులైన మీరు మాత్రమే ఏ విషయాన్ని ధైర్యంగా అర్థము చేయించగలరు ?

**జవాబు:-** ఇతర ధర్మాల వారికి - " మీరు స్వయాన్ని ఆత్మగా భావించండి. పరమాత్మగా కాదు అని తండ్రి చెప్తున్నారు. ఆత్మ అని తెలుసుకొని తండ్రిని స్మృతి చేస్తే వికర్మలు వినాశనమౌతాయి. మీరు ముక్తిధామానికి వెళ్ళిపోతారు. స్వయాన్ని పరమాత్మగా భావిస్తే మీ వికర్మలు వినాశనమవ్వవు." ఈ విషయాన్ని చాలా ధైర్యంగా షేర్నీ శక్తులైన మీరు మాత్రమే అర్థము చేయించగలరు. అర్థము చేయించే అభ్యాసము కూడా ఉండాలి.

**పాట:- నేత్రహీనులకు దారి చూపించండి ప్రభూ!.... (నయనహీన్ కో రాహ్ దిఖావో ప్రభూ!.... )**

**ఓంశాంతి.** ఆత్మిక స్మృతియాత్ర చేయడం కఠినమని పిల్లలు అనుభవము చేస్తున్నారు. భక్తి మార్గములో గడప గడప వద్ద దెబ్బలు తినవలసే వస్తుంది. అనేక విధాలైన జప తపాలు, యజ్ఞాలు చేస్తారు, శాస్త్రాలు మొదలైనవి చదువుతారు. ఈ కారణంగానే బ్రహ్మరాత్రి అని అంటారు. అర్ధకల్పము రాత్రి, అర్ధకల్పము పగలు. ఒక్క బ్రహ్మ మాత్రమే ఉండడు కదా. ప్రజాపిత బ్రహ్మ అయితే వారి పిల్లలు కుమార-కుమారీలు కూడా తప్పకుండా ఉంటారు. కాని మనుష్యులకు ఈ విషయము తెలియదు. జ్ఞాన మూడవ నేత్రమును ఆ తండ్రే పిల్లలకు ఇస్తున్నారు. దీని ద్వారా మీకు సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానము లభించింది. మీరు కల్పక్రితము కూడా బ్రాహ్మణులుగా ఉండి దేవతలుగా అయ్యారు. అప్పుడు దేవతలుగా అయిన వారే ఇప్పుడు మళ్ళీ అవుతారు. మీరు ఆదిసనాతన దేవీదేవతా ధర్మానికి చెందినవారు. మీరే పూజ్యులుగా, మీరే పూజారులుగా అవుతారు. ఇంగ్లీషులో పూజ్యులను పూజా యోగ్యులు(వర్‌షిప్ వర్ది, Worship Worhty) అని, పూజారులను వర్షిప్పర్ అని అంటారు. భారతదేశమే అర్ధకల్పము పూజారిగా అవుతుంది. మేము పూజ్యులుగా ఉండి పూజారులుగా అయ్యామని ఆత్మ అంగీకరిస్తుంది. పూజ్యుల నుండి పూజారులుగా, మళ్ళీ పూజ్యులుగా అవుతారు. తండ్రి పూజ్యునిగా, పూజారిగా అవ్వరు. మేము పూజ్యులైన పావన దేవీ దేవతలుగా ఉండేవారమని 84 జన్మల తర్వాత పూర్తి పతితమై పూజారులుగా అవుతామని మీరంటారు. ఇప్పుడు ఎవరైతే ఆదిసనాతన దేవీదేవతా ధర్మానికి చెందిన భారతవాసులో వారికి వారి ధర్మము గురించి కొద్దిగా కూడా తెలియదు. అన్ని ధర్మాల వారికి మీ మాటలు అర్థము కావు. ఎవరు ఈ ధర్మము నుండి బదిలీ అయ్యి ఉంటారో వారే వస్తారు. ఈ విధంగా చాలా మంది బదిలీ(కన్వర్ట్,Convert) అయ్యి వెళ్ళిపోయారు. తండ్రి చెప్తున్నారు - శివుని మరియు దేవీ దేవతలను పూజించే వారికి సులభము. ఇతర ధర్మాల వారు ప్రశ్నలతో తలలు పాడు చేస్తారు. బదిలీ అయినవారికి టచ్ అయ్యి ఇక్కడకు వచ్చి అర్థము చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. లేకుంటే అంగీకరించరు. ఆర్యసమాజము నుండి

కూడా చాలామంది వచ్చారు. సిక్కులు కూడా వచ్చారు. ఆదిసనాతన దేవీదేవతా ధర్మమువారు ఎవరైతే బదిలీ అయ్యారో వారు తమ ధర్మములోకి తప్పక రావలసి వస్తుంది. వృక్షములో కూడా వేరు వేరు సెక్షన్లు ఉన్నాయి. వచ్చేది కూడా నెంబరువారుగా వస్తారు. కొమ్మలు-రెమ్మలు వస్తూ ఉంటాయి. వారు పవిత్రంగా ఉన్నందున వారి ప్రభావము ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో దేవీ దేవతా ధర్మపు పునాది లేనే లేదు. ఇప్పుడు మళ్ళీ వేయవలసి వస్తుంది. సోదరీ-సోదరులుగా చేసే తీరాలి. ఒక్క తండ్రి పిల్లలైన మనమంతా ఆత్మలము, భాయి-భాయి(సోదరులం). ఆ తర్వాత సోదరీ-సోదరులుగా అవుతాము. ఇప్పుడు నూతన సృష్టి స్థాపనవుతూ ఉంది. మొట్టమొదట బ్రాహ్మణులు మరియు నూతన సృష్టి స్థాపనలో ప్రజాపిత బ్రహ్మ ఆవశ్యకత తప్పకుండా ఉంది. బ్రహ్మ ద్వారా బ్రాహ్మణులు వస్తారు. దీనిని రుద్ర జ్ఞాన యజ్ఞము అని కూడా అంటారు. ఇందులో ప్రజాపిత బ్రహ్మ సంతానమైన బ్రాహ్మణులు తప్పకుండా అవసరము. అతను గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్. బ్రాహ్మణులు మొదట నెంబరులో శిఖలు(పిలకలు). ఆదమ్ బీబి, ఆడమ్ ఈవ్‌ను కూడా అంగీకరిస్తారు. ఇప్పుడు మళ్ళీ పూజారుల నుండి పూజ్యులుగా అవుతున్నారు. అన్నింటికంటే మంచి స్మృతినిప్పించే మందిరము దిల్‌వాడా. క్రింద తపస్సులో కూర్చొని ఉన్నారు. పైన స్వర్గ రాజ్యముంది. ఇక్కడ మీరు చైతన్యంగా కూర్చొని ఉన్నారు. ఈ మందిరము శిథిలమై సమాప్తమవుతుంది. భక్తిమార్గములో మళ్ళీ తయారవుతుంది.

ఇప్పుడు మనము రాజయోగము నేర్చుకుంటున్నామని మళ్ళీ నూతన ప్రపంచములోకి వెళ్తామని మీకు తెలుసు. అది జడ మందిరము. మీరు చైతన్యంగా కూర్చొని ఉన్నారు. మనుష్యులు ముఖ్యమైన మందిరాన్ని సరిగ్గా కట్టించారు. స్వర్గాన్ని ఎక్కడ చూపించాలి? అందుకే పై కప్పులో చూపించారు. దీని పై చాలా బాగా అర్థము చేయించగలరు. భారతదేశమే స్వర్గంగా ఉండేది. ఇప్పుడు భారతదేశమే నరకంగా అయ్యిందని చెప్పండి. ఈ ధర్మము వారైతే వెంటనే అర్థము చేసుకుంటారు. గమనిస్తే హిందువులలో కూడా అనేక ధర్మాలలోకి వెళ్ళి చేరిపోయారు. మీరు వారిని తెచ్చేందుకు చాలా శ్రమ చేయవలసి వస్తుంది. స్వయాన్ని ఆత్మగా భావించి నన్నొక్కరినే స్మృతి చేస్తే చాలు. ఇక ఏమీ చేయనవసరంలేదని బాబా తెలిపించారు. ఎవరికి అర్థము చేయించే అభ్యాసము లేదో వారు ఏమీ మాట్లాడరాదు. లేకుంటే బి.కె.లను అవమానపరుస్తారు. వేరే ధర్మాల వారైతే వారికి " మీరు ముక్తిధామానికి వెళ్ళాలనుకుంటే స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయండి, స్వయాన్ని పరమాత్మగా భావించకండి. స్వయాన్ని ఆత్మగా భావించి పరమాత్మను స్మృతి చేస్తే మీ జన్మ-జన్మాంతరాల పాపాలు నశిస్తాయి, ముక్తిధామానికి వెళ్ళిపోతారు, మీ కొరకు ఈ మన్మనాభవ అనే మంత్రము ఒక్కటే చాలు" అని చెప్పండి. కాని మాట్లాడే ధైర్యముండాలి. సింహిణి శక్తులే ధైర్యంగా సేవ చేయగలరు. సన్యాసులు విదేశాలకు వెళ్ళి విదేశీయులను తీసుకొస్తారు. మీకు ఆధ్యాత్మిక జ్ఞానము ఇస్తామని తీసుకు వస్తారు. కాని వారికిప్పుడు తండ్రిని గురించే తెలియదు. బ్రహ్మ తత్వాన్ని భగవంతుడని భావించి దానినే స్మృతి చేయమని అంటారు. ఈ మంత్రమునిచ్చి ఏదైనా ఒక పక్షిని పంజరములో బంధించినట్లు బంధిస్తారు అంతే. ఇది

అర్థము చేయించేందుకు కూడా సమయం పడ్తుంది. ప్రతి చిత్రము పై భాగములో శివభగవానువాచ అని వ్రాయాలని బాబా తెలిపారు.

ఈ ప్రపంచములో అందరూ దిక్కులేని అనాథులుగా ఉన్నారని మీకు తెలుసు. మీరే తల్లి-తండ్రి అని పిలుస్తారు. అయితే దీని అర్థమేమి? అర్థము తెలియకుండానే మీ కృప వలన అపారమైన సుఖము అని పాడుతూ ఉంటారు. ఇప్పుడు తండ్రి స్వర్గ సుఖమునిచ్చేందుకు మిమ్ములను చదివిస్తున్నారు. దాని కొరకే మీరు పురుషార్థము చేస్తున్నారు. ఎవరు చేస్తారో, వారే పొందుకుంటారు. ఈ సమయంలో అయితే అందరూ పతితులుగానే ఉన్నారు. పావన ప్రపంచము స్వర్గమొక్కటే. అది నూతన ప్రపంచము. ఇక్కడ ఒక్కరు కూడా సతోప్రధానంగా లేరు. సత్యయుగములో ఎవరు సతోప్రధానంగా ఉండినారో, వారే పతితమై తమోప్రధానమైపోతారు. ఏసుక్రీస్తు వెనుక వారి ధర్మానికి చెందినవారు ఎవరైతే వస్తారో వారు మొదట సతోప్రధానంగా ఉంటారు కదా. లక్షల సంఖ్య అయినప్పుడు యుద్ధము చేసి సార్వభౌమత్వము తీసుకునేందుకు వారి సైన్యము తయారవుతుంది. వారికి దు:ఖమూ తక్కువే, సుఖము కూడా తక్కువే. మీకు దొరికినంత సుఖము మరెవ్వరికీ లభించదు. మీరిప్పుడు సుఖధామములోకి వచ్చుటకు తయారవుతున్నారు. మిగిలిన ధర్మాల వారెవ్వరూ స్వర్గములోకి రారు. భారతదేశము స్వర్గంగా ఉన్నప్పుడు అటువంటి పావన ఖండము మరొకటి ఉండనే ఉండదు. తండ్రి ఎప్పుడు వస్తారో, అప్పుడు మాత్రమే ఈశ్వరీయ రాజ్యము స్థాపనవుతుంది. అక్కడ యుద్ధము మొదలైనవేవీ ఉండవు. జగడాలాడుట, కొట్లాడుట చాలా కాలము తర్వాత మొదలవుతుంది. భారతవాసులు ఎక్కువగా యుద్ధాలు చేయలేదు. కొంతమంది మాత్రమే పరస్పరము కొట్లాడుకొని వేరైపోయారు. ద్వాపర యుగములో ఒకరి పై ఒకరు దండెత్తుతారు. ఈ చిత్రాలు మొదలైనవి తయారు చేసేందుకు కూడా చాలా మంచి బుద్ధి కావాలి. స్వర్గంగా ఉండిన భారతదేశము నరకంగా ఎలా అయ్యిందో వచ్చి తెలుసుకోండి అని కూడా వ్రాయాలి. భారతదేశము సద్గతిలో ఉండేది, ఇప్పుడు దుర్గతిలో ఉంది. ఇప్పుడు సద్గతిని పొందేందుకు తండ్రే జ్ఞానమునిస్తున్నారు. మనుష్యులకు ఈ ఆత్మిక జ్ఞానముండదు. ఒక్క పరమపిత పరమాత్మలో మాత్రమే ఈ జ్ఞానముంటుంది. తండ్రి ఈ జ్ఞానాన్ని ఆత్మలకు ఇస్తున్నారు. మిగిలిన మనుష్యులకు మనుష్యులే ఇస్తారు. శాస్త్రాలు కూడా మనుష్యులే వ్రాశారు. మనుష్యులే చదివారు. ఇక్కడ మిమ్ములను ఆత్మిక తండ్రి చదివిస్తున్నారు. ఆత్మలు చదువుకుంటాయి. చదివేది ఆత్మలే కదా. అక్కడ చదివేది, వ్రాసేది మనుష్యులే. పరమాత్మకు శాస్త్రాలు మొదలైనవి చదివే అవసరము లేదు. తండ్రి అంటున్నారు - ఈ శాస్త్రాలు మొదలైన వాటితో ఎవ్వరికీ సద్గతి లభించదు. నేనే వచ్చి అందరినీ వాపసు తీసుకెళ్ళాలి. ఇప్పుడు ప్రపంచములో కోట్ల కొలది మనుష్యులున్నారు. సత్యయుగంలో ఈ లక్ష్మీనారాయణుల రాజ్యమున్నప్పుడు అక్కడ 9 లక్షల మంది మాత్రమే ఉంటారు. చాలా చిన్న వృక్షముగా ఉంటుంది. అయితే ఆలోచించండి, ఇన్ని ఆత్మలు ఎచ్చట ఉండినాయి? బ్రహ్మ తత్వములో గాని, నీటిలో గాని లీనమవ్వలేదు. అవన్నీ(ఆత్మలంతా) ముక్తిధామములో ఉంటాయి. ప్రతి ఆత్మ అవినాశిగా ఉంటుంది. దానిలో

అవినాశి పాత్ర ఇమిడి ఉంది. అది ఎప్పుడూ నశించదు. ఆత్మ వినాశనమవ్వదు. ఆత్మ ఒక బిందు వలె ఉంటుంది. పోతే నిర్వాణానికి ఎవ్వరూ వెళ్లలేరు. ఎప్పుడు ఆత్మలన్నీ వచ్చేస్తాయో, అప్పుడు నేను వచ్చి అందరినీ తీసుకెళ్తాను. తండ్రి పాత్ర చివరిలో ఉంటుంది. నూతన ప్రపంచ స్థాపన తర్వాత పాత ప్రపంచ వినాశనము జరుగుతుంది. ఇది కూడా డ్రామాలో ఫిక్స్ అయ్యింది. మీరు ఆర్య సమాజము వారి గుంపుకు అర్థము చేయిస్తే అందులో ఈ దేవీ దేవతా ధర్మము వారికిది టచ్ అవుతుంది. వారు ఈ విషయము రైట్ అని ఒప్పుకుంటారు. పరమాత్మ సర్వవ్యాపి ఎలా అవుతారు? భగవంతుడనగా తండ్రి. వారి నుండి వారసత్వము లభిస్తుంది. ఆర్య సమాజము వారు కూడా కొంతమంది మీ వద్దకు వస్తారు కదా. వారిని కూడా నాటు మొక్క అని అంటారు. మీరు అర్థము చేయిస్తూ ఉండండి. మీ కులానికి చెందినవారైతే తప్పకుండా వచ్చేస్తారు. భగవంతుడైన తండ్రి ఒక్కరు మాత్రమే. పావనమయ్యేందుకు యుక్తులు తెలుపుతారు. భగవానువాచ - " నన్నొక్కరినే స్మృతి చేయండి (మామేకమ్ యాద్‌కరో). " నేను పతితపావనుడను. నన్ను స్మృతి చేస్తే మీ వికర్మలు వినాశనమై ముక్తిధామానికి వచ్చేస్తారు. ఈ నా సందేశము అన్ని ధర్మాల వారికి తెలపండి. దేహ ధర్మాలన్నీ వదిలి నన్ను స్మృతి చేస్తే మీరు తమోప్రధానము నుండి సతోప్రధానంగా అవుతారని తండ్రి చెప్తున్నారని వారికి చెప్పండి. నేను గుజరాతిని, నేను ఫలానా..... ఇవన్నీ వదిలేయండి. స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయండి. దీనిని యోగాగ్ని అని అంటారు. సంభాళించుకొని అడుగు వేయాలి. అందరికీ ఈ విషయాలు అర్థమవ్వవు. తండ్రి అంటున్నారు - నేనొక్కరినే పతితపావనుడను. మీరందరూ పతితులే. నిర్వాణధామానికి కూడా పావనమవ్వకుండా రాలేరు. రచన యొక్క ఆదిమధ్యాంతాలను కూడా అర్థము చేసుకోవాలి. పూర్తిగా అర్థము చేసుకుంటేనే ఉన్నత పదవి పొందగలరు. భక్తి కొంచెంగా చేసి ఉంటే జ్ఞానము కూడా కొద్దిగానే అర్థమవుతుంది. చాలా భక్తి చేసి ఉంటే జ్ఞానము కూడా చాలా తెలుసుకుంటారు. తండ్రి తెలిపించే జ్ఞానాన్ని ధారణ చేయండి. వానప్రస్థులకైతే చాలా సులభము. గృహస్థ వ్యవహారము నుండి దూరమవుతారు. వానప్రస్థ అవస్థ 60 సంవత్సరాల తర్వాత వస్తుంది. గురువులను కూడా అప్పుడు ఆశ్రయిస్తారు. ఈ కాలములో చిన్న వయస్సులోనే గురువుల వద్దకు పంపిస్తారు. లేకుంటే మొదట తండ్రి, తర్వాత టీచరు, 60 సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత గురువు వద్దకు వెళ్తారు. సద్గతిదాత ఒక్క తండ్రి మాత్రమే. ఈ గురువులందరూ ధనము సంపాదించేందుకు పన్నిన యుక్తులు. సద్గతినిచ్చే సద్గురువు ఒకే ఒక్కరు. సర్వులకు సద్గతినిచ్చే తండ్రి అంటున్నారు - నేను మీకు సర్వ వేద శాస్త్రాల సారాన్ని వినిపిస్తున్నాను. ఇదంతా భక్తిమార్గపు సామగ్రి, తాపలు(సీఢీ) క్రిందకు దిగే తీరాలి. భక్తి పూర్తి అయిన తర్వాత జ్ఞానము లభించినప్పుడు భక్తి అంటే వైరాగ్యమేర్పడ్తుంది. ఈ ప్రపంచమంటే మీకు వైరాగ్యము కలుగుతుంది. కాని ప్రపంచము వదిలి ఎచ్చటకు పోతారు? ఈ ప్రపంచమంతా సమాప్తమైపోతుందని మీకు తెలుసు. అందువలన ఇప్పుడు అనంతమైన ప్రపంచాన్ని సన్యసించాలి. పవిత్రమవ్వకుండా ఇంటికి వెళ్లలేరు. పవిత్రంగా అయ్యేందుకు స్మృతి యాత్ర చేయాలి. భారతదేశములో రక్త నదులు ప్రవహించిన పిదప మళ్లీ

పాల నదులు ప్రవహిస్తాయి. విష్ణువును కూడా క్షీరసాగరములో చూపిస్తారు. ఈ యుద్ధము ద్వారా ముక్తి-జీవన్ముక్తుల గేటు తెరవబడుతుందని అర్థము చేయించబడ్తుంది. పిల్లలైన మీరెంతెంత ముందడుగు వేస్తూ ఉంటారో అంత ప్రభావము వెలువడ్తూ ఉంటుంది. ఇప్పుడు యుద్ధము జరగనే జరుగుతుంది. ఇంతకుముందు చిన్న అగ్ని కణముతో ఏమి జరిగిందో చూచారు కదా. యుద్ధము తప్పకుండా జరుగుతుందని అర్థము చేసుకుంటారు. యుద్ధము జరుగుతూనే ఉంటుంది. ఒకరికొకరు సహాయకారులవుతూనే ఉంటారు. మీకు నూతన ప్రపంచము కావాలంటే పురాతన ప్రపంచము తప్పకుండా సమాప్తమయ్యే తీరాలి. మంచిది.

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. ఇప్పుడు ఈ పాత ప్రపంచము సమాప్తమవ్వనున్నది. కనుక ఈ పాత ప్రపంచాన్ని సన్యసించాలి. ప్రపంచాన్ని వదిలి ఎక్కడకూ వెళ్ళేది లేదు. కాని దీనిని బుద్ధితో మర్చిపోవాలి.

2. నిర్వాణధామానికి వెళ్ళేందుకు పూర్తి పావనంగా అవ్వాలి. రచన ఆది-మధ్య-అంత్యములను పూర్తిగా తెలుసుకొని నూతన ప్రపంచములో ఉన్నత పదవిని పొందాలి.

## వరదానము :- " సోమరితనము లేక నిర్లక్ష్యమనే నిద్రకు విడాకులిచ్చే నిద్రాజీత్ చక్రవర్తి భవ "

" సాక్షాత్కారమూర్తులుగా అయి భక్తులకు సాక్షాత్కారము చేయించేందుకు లేక చక్రవర్తులుగా అయ్యేందుకు నిద్రాజీతులుగా అవ్వండి. వినాశకాలము గురించి మర్చిపోయినప్పుడు నిర్లక్ష్యము లేక సోమరితనమనే నిద్ర వస్తుంది. భక్తుల పిలుపులు వినండి. దుఃఖ ఆత్మలు దుఃఖముతో పిలిచే ఆర్తనాదాలు వినండి. దప్పికగొన్న ఆత్మల ప్రార్థనలు విన్నప్పుడు ఎప్పుడూ నిర్లక్ష్యమనే నిద్ర రాదు. కనుక ఇప్పుడు సదా వెలిగే జ్యోతిగా అయి నిర్లక్ష్యమనే నిద్రకు విడాకులివ్వండి, సాక్షాత్కారమూర్తులవ్వండి.

## స్లోగన్ :- " తనువు–మనసు–ధనము, మనసు–వాణి–కర్మ – ఏ విధంగానైనా తండ్రి కర్తవ్యంలో సహయోగులుగా అయితే సహజయోగులుగా అవుతారు. "